రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

రాష్ట్రస్థాయికి ఎంపికైన జూనియర్ బాలికల కబడ్డీ జట్టు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 21: రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జూనియర్ బాలికల జట్టును ఎంపిక చేసినట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అడ్‌హక్ కమిటీ చైర్మన్ భూలోకరావు, కన్వీనర్ కర్తయ్య శనివారం విలేకరులకు తెలిపారు. పి.కృష్ణవేణి, జి.శ్రీజ (మేళ్లచెర్వు), దీప్తి, ఎం. సంధ్య (రాయినిగూడెం), డి.నిక్షిత (తెల్లాపురం), వర్షిత, పి.చంద్రశ్రీ, ఎం.దీక్షిత (నామవరం), డి.వమిత (తిరుమలగిరి), స్వాతి (ఎర్రపహాడ్), ఎ.దివ్య (అప్పన్నపేట), టి.హర్షిత (బూరుగడ్డ) జిల్లా జట్టుకు ఎంపికైనట్లు వెల్లడించారు. వీరికి కోచ్‌గా మధు, మేనేజర్‌గా మల్లిక వ్యవహరించనున్నారని తెలిపారు. ఈ జట్టు ఈ నెల 22 నుంచి 25 వరకు మేడ్చల్ జిల్లా హకీంపేట్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటుందన్నారు.

జాజిరెడ్డిగూడెం హైస్కూల్‌లో కళా వేదిక ప్రారంభం

కళా వేదికను ప్రారంభిస్తున్న దాత దశరథ రామయ్య

అర్వపల్లి, డిసెంబర్ 21: జాజిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, రిటైర్డ్ టీచర్ బ్రాహ్మణపల్లి దశరథ రామయ్య, పూర్వ విద్యార్థి కుంభం రామ్మూర్తి, సుభద్ర సౌజన్యంతో సుమారు రూ.4 లక్షలతో నిర్మించిన కళా వేదికను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మాణ దాత దశరథ రామయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఇందిర, వెంకటరమణ, రంగయ్య, కొమురెల్లి, అక్కులు, జైరామ్, ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 21: మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన సీపీఎం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలు బాధాకరమని, ఆయనను తక్షణమే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా, బీజేపీ ఆలోచనలు కుల, మతతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల వారికి నిజమైన గౌరవం లేదన్నారు. అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్‌రావు, ముల్కలపల్లి రాములు, నాగరపు పాండు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నెస్పీ కాల్వను ఆక్రమించి భవనాల నిర్మాణం

- స్థానికుల ఫిర్యాదుతో అధికారుల సర్వే

మార్కింగ్ చేస్తున్న అధికారులు

మఠంపల్లి, డిసెంబర్ 21: మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో సుమారు రెండు కిలోమీటర్ల మేర ఎన్నెస్పీ కాల్వను ఆక్రమించి పలువురు భవంతులు నిర్మించారు. కాల్వతో పాటు ఇరువైపులా రోడ్డు ఆక్రమించారని గతంలో స్థానికులు అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోకపోవడంతో లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. దీంతో లోకాయుక్త ఆదేశాల మేరకు శనివారం ఎన్నెస్పీ డీఈ బిక్షం రెవెన్యూ అధికారులతో కలిసి సర్వే చేపట్టి కాల్వకు ఇరువైపులా కొలతలు వేసి మార్కింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గిరి, ఎన్నెస్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'అంటువ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి'

మఠంపల్లి, డిసెంబర్ 21: ప్రజలు అంటువ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. శనివారం మండలంలోని చౌటపల్లి గ్రామంలో వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ సమక్షంలో హెచ్ఐవీ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవీ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఏఎన్ఎం సైదమ్మ, ఆశ వర్కర్లు మాధవి, రజిని, కోటేశ్వరి, వైఆర్‌జీ కేర్ సూపర్‌వైజర్ సుజాత పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

HOUSE FOR SALE
House for Sale: Plot No.24. 3 ceters and 1BHK (200) Yards Sai vishwanath colony, Miryalaguda Road, Nalgonda, Contact No.8897054969.

నటీనటులు కావలెను
షార్ట్ ఫిల్మ్స్‌లో నటించుటకు నటనపైన ఆసక్తి గల నూతన నటీనటులు కావలెను. శ్రీ వేణుగోపాలస్వామి ఆర్ట్స్ ప్రొడక్షన్. గడ్డం ఉపేందర్ డైరెక్టర్. సంప్ర॥9010012948.
NLG-339880

ఉద్యోగ అవకాశం
★ మిర్యాలగూడ పరిసర ప్రాంతంలో రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగంలో పనిచేయుటకు MBA పూర్తి చేసిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర : 9396610312

RENT COMMERCIAL
★Nalgonda Town, More Super Market, Hyd. Rd., Nr. NTR Statue, 2nd Floor, 3800 Sft., Lift, Steps, Parking. 9848432286.
NT-1626

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

ఖైదీలకు ఉచిత న్యాయ సాయం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి

హుజూర్‌నగర్, డిసెంబర్ 21: న్యాయవాదిని ఏర్పాటు చేసుకోవడానికి ఆర్థిక స్థోమత లేని ఖైదీలకు న్యాయ సేవాధికార సంస్థ తరఫున న్యాయవాదిని నియమించి ఉచిత న్యాయ సాయం అందిస్తామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీవాణి తెలిపారు. శనివారం హుజూర్‌నగర్‌లోని సబ్ జైల్‌ను ఆమె తనిఖీ చేసి ఖైదీలతో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా అనేక మంది ఖైదీలకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. జైలులో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జైలు నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, రాఘవరావు, వెంకటేశ్, సత్యనారాయణ, వెంకటరత్నం, ప్రవీణ్, జైలు సూపరింటెండెంట్ మంగ్తా నాయక్, సీతారామచంద్రరావు, ఖాసీం, అమల పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

- డీఎస్పీ రవి

స్టేషన్‌లో పోలీస్ కిట్లను పరిశీలిస్తున్న డీఎస్పీ రవి

అర్వపల్లి, డిసెంబర్ 21: గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నామని డీఎస్పీ రవి అన్నారు. వాటిని విక్రయించినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం ఆయన అర్వపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని కోరారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని వదలబోమని పేర్కొన్నారు. ఇసుక, పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను, పోలీస్ కిట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ రఘువీర్‌రెడ్డి, ఎస్ఐ బాలకృష్ణ, ఏఎస్ఐలు రాములు, రాంకోటి, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

- ఎస్ఐ బాబు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కళా బృందం సభ్యులు

మఠంపల్లి, డిసెంబర్ 21: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మఠంపల్లి ఎస్ఐ బాబు మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరాలపై 1930 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, పోలీస్ సిబ్బంది నరసింహారావు, మహ్మద్, కళా బృందం సభ్యులు గోపయ్య, గురులింగం, చారి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎడ్యుకేషన్ ఫెయిర్'

ఎడ్యుకేషన్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రదర్శనలను వీక్షిస్తున్న ఉపాధ్యాయులు, యాజమాన్యం

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 21: జిల్లా కేంద్రంలోని ఎంఎస్ రెడ్డి పాఠశాలలో శనివారం ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు సుమారు 70 సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చామకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ స్వర్ణలత, ప్రిన్సిపాల్ రజిని, ఆర్‌కేఎల్‌కే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ త్యాగరాజు, గణిత అధ్యాపకుడు భరత్, కంభం వెంకటేశ్వర్లు, లింగాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలి

- తాసీల్దార్‌కు ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నేరేడుచర్ల, డిసెంబర్ 21: మండలంలోని ఫత్తేపురం గ్రామ శివారులోని సర్వే నంబర్లు 94,95,96,97,98లో గల ప్రభుత్వ, ఎన్ఎస్పీ భూమిని కొందరు ఆక్రమించి చేపల చెరువు తవ్వారని, తిరిగి కోళ్ల ఫారం ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారని, సర్వే చేసి ఆ భూమికి హద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం తాసీల్దార్ సైదులుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఆ భూమిని గ్రామంలోని భూమి లేనివారికి పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ఇంజమూరి మల్లయ్య, జిల్లా నాయకులు యడవెల్లి చంద్రయ్య, మండ కాంతయ్య, నాగరాజు, రాజేశ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఆహారోత్సవం

రామాపురంలోని పాఠశాలలో ఆహార పదార్థాలను ప్రదర్శిస్తున్న దృశ్యం

నేరేడుచర్ల, డిసెంబర్ 21: మండలంలోని దిర్శించర్ల, శాంతినగర్, రామాపురం ప్రాథమిక పాఠశాలల్లో శనివారం ఆహారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు రకరకాల వంటకాలు, పండ్లు, కూరగాయలు తీసుకొచ్చి ప్రదర్శించారు. ఆయా పదార్థాల్లో ఏయే పోషకాలు ఉన్నాయో తెలిపారు. విద్యార్థుల పెరుగుదలకు ఉపయోగపడే ఆహార పదార్థాల గురించి వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓ సత్యనారాయణ, హెచ్ఎంలు మధు, మామిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, అనంతరెడ్డి, ఉపాధ్యాయులు నాగవాణి, స్వాతి, మజీద్ బేగం, శిరీష, శ్రీదేవి, శ్రీనివాసరావు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, నాగమణి, సంధ్య, రాములు, అంజయ్య పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆహారోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం జయప్రద, ఉపాధ్యాయులు శైలజ, షబాన, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

మేళ్లచెర్వు, డిసెంబర్ 21: మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశంలో పలువురు మండల స్థాయి అధికారులు ఆయా శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ ఖాజా అజ్గర్ అలీ, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ అధికారుల దాడుల్లో బెల్లం పట్టివేత

హుజూర్‌నగర్, డిసెంబర్ 21: నేరేడుచర్ల మండలంలో ఎక్సైజ్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. కంకిపాటి శివ, గోవింద్, జకీర్ పాషా, ఒగ్గు బాలకృష్ణ అనే వ్యక్తులు ద్విచక్ర వాహనం, గూడ్స్ క్యారియర్‌లో తరలిస్తున్న 2,026 కిలోల సారా తయారీ బెల్లం, 100 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు. వాహనాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ వెన్నెల, సిబ్బంది నాగయ్య, నాగరాజు, రవి కుమార్, గోపిరెడ్డి, బాలు పాల్గొన్నారు.

ఏపూరు హైస్కూల్‌కు ఫ్యాన్లు వితరణ

సూర్యాపేట, డిసెంబర్ 21 (ఆత్మకూర్.ఎస్): ఆత్మకూర్.ఎస్ మండలంలోని ఏపూరు హైస్కూల్‌కు శనివారం గురుదేవ ట్రస్ట్ నిర్వాహకురాలు పూర్ణిమ సహకారంతో 6 ఫ్యాన్లు, 4 ట్యూబ్‌లైట్లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బాసిత్, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, రమణ, వేణు, పుష్పకుమారి, విజయ్, నాగేందర్, వెంకటేశ్, విజయ, శ్రీను, నగేశ్, నస్రీన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

'బీపీఈఎఫ్ మహాసభను విజయవంతం చేయాలి'

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 21: హైదరాబాద్‌లోని సర్దార్ పటేల్ ఆడిటోరియంలో నేడు నిర్వహించనున్న భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్(బీపీఈఎఫ్) మహాసభను విజయవంతం చేయాలని ఫెడరేషన్ సూర్యాపేట డివిజన్ సెక్రటరీ జి.సైదులు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పోస్టల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ మహాసభలకు రాష్ట్రంలోని పోస్టల్ ఉద్యోగులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు కె.దయాకర్, సునీల్‌కుమార్, శుక్లా, శ్యాంకుమార్ పాల్గొన్నారు.

'ఎస్సారెస్పీ కాల్వలకు నీటిని విడుదల చేయాలి'

తుంగతుర్తి, డిసెంబర్ 21: యాసంగి పంటల సాగుకు ఎస్సారెస్పీ కాల్వలకు నీటిని విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల యువజన నాయకుడు బొజ్జ సాయికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నాట్లు వేసుకోవడానికి నీటి కోసం రైతులు ఎదురుచూస్తున్నారని, అధికారులు వెంటనే స్పందించి నీటిని విడుదల చేయాలని కోరారు.

'పాడి పశువుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి'

మద్దిరాల, డిసెంబర్ 21: పాడి పశువుల ఆరోగ్యం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి సుస్మిత అన్నారు. శనివారం మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో పశువులకు ఉచిత గర్భకోశ నివారణ చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పశుగ్రాసం పెంపకం, కృత్రిమ గర్భధారణ వల్ల కలిగే లాభాల గురించి రైతులకు వివరించారు. శిబిరంలో 37 పశువులకు వ్యాధుల నివారణ చికిత్సలు, 50 దూడలకు నట్టల నివారణ మందులు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ పశువైద్యుడు శంకర్, గోపాలమిత్రలు నాగెల్లి శ్రవణ్‌కుమార్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ధరలకే ఎరువులు విక్రయించాలి

- మండల వ్యవసాయాధికారి నాగేశ్వర్‌రావు

తిరుమలగిరి, డిసెంబర్ 21: మండలంలో 150 టన్నుల డీఏపీ, 1000 టన్నులకు పైగా యూరియా నిల్వలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారి నాగేశ్వర్‌రావు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎరువుల షాపులను తనిఖీ చేసి స్టాక్ వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఎలాంటి ఎరువుల కొరత లేదని తెలిపారు. ఎరువులు ప్రభుత్వ ధరలకే విక్రయించాలని దుకాణదారులకు సూచించారు. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దేవాదుల ప్రాజెక్ట్ కాల్వల భూముల పరిశీలన

మాలీపురంలో కాల్వ భూములను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

తిరుమలగిరి, డిసెంబర్ 21: మండల పరిధిలోని మాలీపురం, తాటిపాముల గ్రామాల్లో దేవాదుల ప్రాజెక్ట్ కాల్వల భూములను అదనపు కలెక్టర్ రాంబాబు శనివారం పరిశీలించారు. మండల పరిధిలోని ఎగువ ప్రదేశాలైన తాటిపాముల, నందాపురం, తొండ, మాలీపురం, వెలిశాల, నెల్లిబండ ప్రాంతాలకు జనగాం జిల్లాలోని చెన్నూరు రిజర్వాయర్, దేవాదుల ప్రాజెక్ట్ నుంచి కాల్వల ద్వారా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో 10 ఆర్, 11ఆర్ కాల్వల భూములను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీఓ వేణుమాధవ్, తాసీల్దార్ హరిప్రసాద్, ఆర్ఐ సుజీత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రామానుజన్ జయంతి వేడుకలు

చిలుకూరు: రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మేళ్లచెర్వు, డిసెంబర్ 21: ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణిత ఉపాధ్యాయులను సన్మానించారు. మేళ్లచెర్వులోని ఐడియల్ స్కూల్‌లో విద్యార్థులు గణిత సూత్రాలను ప్రదర్శించారు. కరస్పాండెంట్ రాజ్యలక్ష్మీరమణకుమార్, రాజశేఖర్, రామకృష్ణ, అనూష, కల్యాణి పాల్గొన్నారు.

చిలుకూరు: పాలే అన్నారం హైస్కూల్‌లో రామానుజన్ జయంతిని నిర్వహించారు. హెచ్ఎం నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు కాశీనాథ్, అనంతరెడ్డి, ప్రసాద్, అప్పిరెడ్డి, శాంతకుమారి, వీరబాబు, నరసింహారావు, మల్లేశ్వరరావు, విరూపాక్ష, ఆసిఫ్ పాల్గొన్నారు.

అర్వపల్లి: తిమ్మాపురం హైస్కూల్‌లో నిర్వహించిన రామానుజన్ జయంతిలో హెచ్ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు నర్సయ్య, కృష్ణయ్య, రవీందర్, వెంకన్న, మురళికృష్ణ, శేఖర్, మాధవి, రెహానాబేగం, సీనయ్య, శ్రీనివాస్, రామాంజనేయులు పాల్గొన్నారు.

సూర్యాపేట అర్బన్: జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో రామానుజన్ జయంతి నిర్వహించారు. కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి

పాలకవీడు, డిసెంబర్ 21: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు తాటికొండ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలకు అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు హామీలను అమలు చేయకుండా తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హామీల అమలుపై ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి రవినాయక్, నాయకుడు మూడు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఇద్దరు మృతి

చివ్వెంల, డిసెంబర్ 21: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ యువకుడు చికిత్సపొందుతూ శనివారం మృతిచెందాడు. ఎస్ఐ మహేశ్వర్ కథనం ప్రకారం.. మండలంలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన షేక్ రియాజ్ (28) ఈ నెల 19న రాత్రి 7 గంటల సమయంలో బైక్‌పై సూర్యాపేట నుంచి తన స్వగ్రామానికి బయలుదేరాడు. గ్రామ సమీపంలోని సబ్ స్టేషన్ వద్దకు రాగానే ఎదురుగా బైక్‌పై వచ్చిన అదే గ్రామానికి చెందిన అఫ్సర్ ఢీకొట్టడంతో రిజ్వాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వెంటనే ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బాలెంలలో..

సూర్యాపేట రూరల్: బాలెంలకు చెందిన ఉసికల అశోక్ (26) పెయింటింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పని నిమిత్తం గత గురువారం సూర్యాపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా బాలెంల శివారులో లారీ ఢీకొట్టడంతో అశోక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించగా శుక్రవారం మృతిచెందాడు. మృతుడికి భార్య ఉన్నారు. కాగా, బాలెంల శివారులో ఉన్న ఫ్లైఓవర్ వద్ద సర్వీస్ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతోనే ప్రమాదం జరిగిందని మృతుని బంధువులు, గ్రామస్తులు ప్రమాదం జరిగిన చోట శనివారం రాస్తారోకో నిర్వహించారు. రూరల్ పోలీసులు అక్కడకు చేరుకొని వారికి సర్దిచెప్పి రాస్తారోకోను విరమింపజేశారు.

'అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాలి'

గరిడేపల్లి: పోలీసుల అదుపులో నాయకులు

గరిడేపల్లి, డిసెంబర్ 21: అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా తక్షణమే పదవికి రాజీనామా చేయాలని సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్, జై భీమ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలోని కోదాడ-మిర్యాలగూడ ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాగా, నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిలకర రామస్వామి, బరిగెల విజయ్‌కుమార్, నకిరేకంటి రవి, పిట్ట నర్సయ్య, శేఖర్, అంబటి బిక్షం, రామకృష్ణ, సైదిరెడ్డి, మచ్చ గురేష్, పిట్ట నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో వివిధ రంగాల కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అమిత్ షా వ్యాఖ్యలు బాధాకరమన్నారు.

'ధ్యానాన్ని జీవితంలో భాగం చేసుకోవాలి'


కోదాడ రూరల్: కూచిపూడి హైస్కూల్‌లో ధ్యానంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 21: ధ్యానాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని ఏఎస్పీ నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ధ్యాన కేంద్రం శిక్షకుల ఆధ్వర్యంలో సుమారు 250 మంది పోలీసు సిబ్బంది ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వంతో పాటు మానసికంగా బలంగా ఉండాలని తెలిపారు. ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, పట్టణ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, సూర్యాపేట మండల సీఐ రాజశేఖర్, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది, ఎస్‌బీ, డీసీఆర్‌బీ, షీటీమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

కోదాడ రూరల్: కూచిపూడి హైస్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ధ్యానం చేశారు. హెచ్ఎం శ్రీదేవి పాల్గొన్నారు.

సూర్యాపేట అర్బన్: జిల్లా కేంద్రంలోని సాహితీ హైస్కూల్‌లో అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా షీ టీమ్ ఎస్ఐ నీలిమ హాజరయ్యారు. ధ్యాన గురువు పాటి మహేందర్ రెడ్డి, కరస్పాండెంట్ తీగల ఉపేందర్ రావు పాల్గొన్నారు.